హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 208 | పేజీలు : 08 | శనివారం | 08-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

సీఎం రేవంత్‌కు కేటీఆర్

బహిరంగ లేఖ!

జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ

నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు

రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ

ఒంటరి పోరు

రామచందర్ రావు

తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు

రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం

మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు

నీట్ పేపర్ లీక్ పై సీబీఐ చార్జ్‌షీట్

13 మంది నిందితులపై సీబీఐ ప్రత్యేక కోర్టులో 94 పేజీల చార్జ్‌షీట్ దాఖలు

పీవీ కులకర్ణి, మనీషా మాందరే, మనీషా హవల్దార్ ఈ లీకేజీ వెనక ప్రధాన కారకులని వెల్లడి

విస్తుపోయే నిజాలు వెలుగులోకి!

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సీబీఐ ముమ్మర దర్యాప్తు జరపగా చార్జ్‌షీట్‌లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలువురు ఎన్‌టీఏ నిపుణులు, మధ్యవర్తులు ఒక వ్యవస్థీకృత ముఠాగా ఏర్పడి ఈ రాకెట్‌ను నడిపించారని కేంద్ర దర్యాప్తు సంస్థ నిరూపించింది. పుణేలోని ఒక నివాస సముదాయానికి చెందిన యాక్సెస్ కంట్రోల్ యాప్, మొబైల్ ఫోన్ లొకేషన్లు, బయోమెట్రిక్ రికార్డుల ఆధారంగా ఈ కేసులో 13 మంది నిందితులపై సీబీఐ ప్రత్యేక కోర్టులో 94 పేజీల చార్జ్‌షీట్ దాఖలు చేసింది.ప్రవేశ పరీక్ష తయారీలో భాగమైన మూడు సబ్జెక్టుల నిపుణులు ప్రశ్నలను ఎలా లీక్ చేశారో సీబీఐ వివరించింది.

హైదరాబాద్ పల్స్,డెస్క్

పీవీ కులకర్ణి, మనీషా మాందరే, మనీషా హవల్దార్ ఈ లీకేజీ వెనక ప్రధాన కారకులని పేర్కొంది. వీరు ప్రశ్నలను గుర్తుపెట్టుకోవడం, చీటీలపై రాసుకోవడం, పుస్తకాల్లో సంబంధిత పేరాలను మార్క్ చేయడం వంటి పద్ధతులను నిందితులు అనుసరించారని వివరించింది. కులకర్ణి కెమిస్ట్రీ నిపుణుడు కాగా మిగతా ఇద్దరు బోటనీ, ఫిజిక్స్‌లో నిపుణులు. అరెస్టయిన 13 మందిలో వీరు కూడా ఉన్నారు.ఎన్‌టీఏ కేంద్రంలో ప్రశ్నల రూపకల్పన, అనువాదం చేస్తున్న సమయంలో వివిధ విభాగాల్లోకి నిపుణులకు ప్రవేశం ఉండేదని సీబీఐ చార్జిషీట్‌లో చెప్పింది. అప్పుడే వారు చీటీలపై ప్రశ్నలను రాసుకుని, పుస్తకాల్లో పేరాలను మార్క్ చేసుకునేవారని తెలిపింది. భారీ మొత్తంలో డబ్బు కోసం ఎన్‌టీఏలోని భద్రతా లోపాలను వాడుకున్నారని ఆరోపించింది. హవల్దార్, మాంధరేలు కూడా తమ జ్ఞాపకశక్తి ఆధారంగా ప్రశ్నలను హోటల్ గదుల్లోని సబ్జెక్ట్ పుస్తకాలపై నోట్ చేసుకున్నారని తెలిపింది. ఎన్‌టీఏ నిబంధనలను ఉల్లంఘించి పరీక్షకు

కేసులకు భయపడేది లేదు..

ప్రజల పక్షాన పోరాడుతాం

మంచిర్యాల కోర్టుకు హాజరైన బాల్క సుమన్

క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటన కేసు

కోవా లక్ష్మితో కలిసి కోర్టుకు హాజరైన బాల్క సుమన్

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు పోరాటం

ఆపబోమని వ్యాఖ్య

10న సీఎం వరుణయాగం

వర్షాలు సమృద్ధిగా కురిసి

రైతాంగం సుభిక్షంగా ఉండాలి

ఈ నెల 10న వరుణయాగం నిర్వహించాలని

సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

ముహూర్తం ఖరారు చేసిన

యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాగ క్రతువులు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ నెల 10న వరుణ యాగం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలోని విజయ విహార్ ప్రాంగణం వేదికగా ఈ యాగం చేయనున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు ఖరారు చేసిన ముహూర్తం ప్రకారం యాగ క్రతువులు నిర్వహించనున్నారు.

పూర్ణాహుతిలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి

10న సాయంత్రం జరిగే మహత్తర పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని యాదాద్రి ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నె సత్య నారాయణ రెడ్డి (ఎంఎస్ఎన్ రెడ్డి) తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు, రిజర్వాయర్లు, చెరువులు జలకళ సంతరించుకోవాలని, పాడి పంటలు బాగా పండాలనే సంకల్పంతో సీఎం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు... 2లో

చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నాం..

అందుకు ఈ పథకమే నిదర్శనం: సీఎం చంద్రబాబు

చీరాలలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సాయం

ఎన్నికల్లో చెప్పని హామీని కూడా నెరవేర్చామన్న ముఖ్యమంత్రి

చేనేత వర్గాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్, పెన్షన్ పథకాలను వివరించిన సీఎం

చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ



హైదరాబాద్ పల్స్,డెస్క్

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం కొత్తపేట గ్రామంలో 'నేతన్న సేవలో' అనే కొత్త పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు

ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

అమెరికాకు భారత్ గట్టి కౌంటర్

ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్

ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ

విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

హైదరాబాద్ పల్స్,డెస్క్

విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా

భయపడొద్దు, నేనున్నాను

టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని

"ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా

పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు

విచారణకు భయమెందుకు?

డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన

లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ

డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్

విద్యా దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్,డెస్క్

డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం

సీఎం రేవంత్‌కు కేటీఆర్

బహిరంగ లేఖ!

మొదటి పేజీ రువాయి

జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎఫ్‌సీఆర్ఏ బిల్లు

మా అంతర్గత విషయం

మొదటి పేజీ రువాయి

ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది.అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ ఛార్జ్‌షీట్

మొదటి పేజీ రువాయి

ముందు వీరు పుణేలో కోచింగ్ క్లాసులు నిర్వహించారని పేర్కొంది.అనంతరం తమ నెట్‌వర్క్‌లో భాగమైన మధ్యవర్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు ఆ ప్రశ్నలను చేరవేశారనే సీబీఐ అభియోగాలు మోపింది. తమ మోసం బయటపడకుండా ఉండేందుకు డిజిటల్ మార్గాలను ఉపయోగించకుండా, ఈ పద్ధతిని ఎంచుకున్నారని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. ఆర్థిక లబ్ధితో పాటు కోచింగ్ సెంటర్ల విజయశాతాలను పెంచేందుకే ఈ కుట్ర పన్నారని తెలిపారు.మనీషా సంజయ్ వాఘ్మారే అనే బ్యూటీషియన్ ఈ కేసులో కీలక మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సీబీఐ వెల్లడించింది. ఈమె కొంతమంది విద్యార్థులను ఈ నిపుణుల క్లాసుల్లో చేర్పించి, వారు ప్రశ్నలను రాసుకున్న నోట్‌బుక్స్‌ను సేకరించి రాజస్థాన్, హరియాణా వంటి రాష్ట్రాల్లోని అభ్యర్థులకు లీక్ చేసినట్లు ఆరోపించింది. అలాగే, మాంధరే సూచన మేరకు ఫిజిక్స్ నిపుణురాలు హవల్దార్ ఒక విద్యార్థి తల్లికి 68 ప్రశ్నలతో కూడిన 16 పేజీల మెటీరియల్‌ను అందించినట్లు పేర్కొంది.చేతిరాతతో ఉన్న కొన్ని నోట్స్‌ను దర్యాప్తులో భాగంగా సీబీఐ స్వాధీనం చేసుకుంది. అలాగే ఎన్‌టీఏ అనుసరిస్తోన్న నిబంధనల్లో లోపాలను సీబీఐ ఎత్తిచూపింది. ఎన్‌టీఏ లో పేపర్ సెట్టింగ్‌లో కీలకమైన ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు, అక్కడి నుంచి వచ్చేటప్పుడు నిపుణులను తనిఖీ చేసే పద్ధతి లేదని చెప్పింది. పేపర్ తయారీ ప్రక్రియలో భాగమైన నిపుణులకు ఆ ప్రశ్నలు సులభంగా గుర్తుంటాయి. కులకర్ణి మూడు సెట్ల పరీక్షపత్రాల నుంచి మూడురోజుల్లో 135 ప్రశ్నలను అనువాదం చేశారు.సీబీఐ స్వాధీనం చేసుకున్న లీక్?డ్? మెటీరియల్‌ను పరిశీలించిన దిల్లీ యూనివర్సిటీ నిపుణుల కమిటీ, నీట్– యూజీ 2026కి సంబంధించిన నాలుగు సెట్ల పేపర్లు (క్రైలాష్, శివాలిక్, సెట్ 2, సెట్ 3) తో స్పష్టంగా సరిపోలిందని తేల్చిందని వివరించింది. ముఖ్యంగా నిందితులైన ఎన్‌టీఏ నిపుణులకు ఏ ప్రశ్నపత్రాలపై యాక్సెస్ ఉందో, ఆ సెట్లలోని ప్రశ్నలు లీక్ అయిన మెటీరియల్‌తో గరిష్టంగా 85 శాతం వరకు ఏకీభవించినట్లు సీబీఐ తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నాం..

మొదటి పేజీ రువాయి

రూ. 25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 179 కోట్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకునే ఆగస్టు 7వ తేదీని మరపురాని రోజుగా మార్చాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా, చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామనడానికి 'నేతన్న సేవలో' పథకమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. చేనేత కేవలం ఒక వృత్తి కాదని, అది భారతీయ సంస్కృతికి, దేశం గర్వించదగ్గ కళకు ప్రతీక అని కొనియాడారు. ఒకప్పుడు చేనేత ఉత్పత్తులతో 'మినీ ముంబై'గా పేరుగాంచిన చీరాలకు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేనేత వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా కింద రూ. 4,000 పింఛను అందిస్తున్నామని, దీని ద్వారా 85 వేల మందికి ఏటా రూ. 420 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ. 79 కోట్లు అందించాన్నారు.చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ. 10 కోట్లతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం తెలిపామని, హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమం ద్వారా కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.విశాఖపట్నంలో రూ. 4,200 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ద్వారా చేనేత రంగానికి మరింత ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

కేసులకు భయపడేది లేదు..

మొదటి పేజీ రువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటనపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ఆయన ఈరోజు మంచిర్యాల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను సెప్టెంబర్ 25కు వాయిదా వేసింది.అనంతరం మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్... క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అక్రమ మార్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కోట్ల రూపాయలు, బ్లాంక్ చెక్కులు చూపించినా లొంగకపోవడంతోనే తమపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులకు, బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలకు ఒక చట్టం, అధికార పార్టీ నేతలకు మరొక చట్టం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

10న సీఎం వరుణయాగం

మొదటి పేజీ రువాయి

దాదాపు 22 లక్షల ఎకరాల ఆయకట్టు

ఆగస్టు 10న సాయంత్రం 3:20 నుంచి 3:24 నిమిషాల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరు కానున్నారు. 108 మంది రుత్విక్కులు, 11 హోమగుండాలు, వేద పండితులు, అర్చక బృందం ఈ యాగంలో పాల్గొంటారని దేవాదాయ శాఖ తెలిపింది.రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎల్ నినో ప్రభావం తొలగిపోయి ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర ప్రాజెక్టుల్లో నీరు చేరినప్పటికీ శ్రీశైలం నుంచి నీటి విడుదల కాకపోవడంతో నాగార్జునసాగర్ ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌లోనే ఉంది. శ్రీశైలం నిండటానికి మరో వారం రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. సాగర్ కింద దాదాపు 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండటంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న వరుణ యాగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

విచారణకు భయమెందుకు?

మొదటి పేజీ రువాయి

దాడులకు పాల్పడుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు.ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల వరకు పలుచోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేసి, నాయకులను నిర్బంధించారని వివరించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని చెబుతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచారు.

1. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి.

2. ప్రస్తుతం రూ.9,000 కోట్లకు చేరిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

3. ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున గత రెండేళ్ల బకాయిలతో సహా నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలి.

"చంద్రబాబు గారూ... మీరు దీక్షా శిబిరాలను ధ్వంసం చేయవచ్చు, పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయించవచ్చు. కానీ డీఎస్సీ లీకేజీ ఆధారాలను చెరిపేయలేరు. నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

భయపడొద్దు, నేనున్నాను

మొదటి పేజీ రువాయి

అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు."ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ

ఒంటరి పోరు

మొదటి పేజీ రువాయి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి పొత్తులు లేకుండానే బరిలోకి దిగుతామని ఆయన ప్రకటించారు.ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన సమయం చూసి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వంలో పెరుగుతున్న అవినీతిపై పోరాడాలని, అధికారంలోకి వచ్చేందుకు పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని జాతీయ నాయకత్వం తమకు సూచించినట్లు రామచందర్ రావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళతామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.అన్ని మండలాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో 'డబుల్ ఇంజిన్ సర్కార్'ను ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు రాష్ట్రంలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడానికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

అప్పుడు జీఎస్టీ, టీడీఎస్ – ఇప్పుడు యూపీఐ ..! జనం ఆందోళన వెనుక ?

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :
కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంట్ లో యూపీఐ లావాదావీలపై ఛార్జీలు వసూలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లును ఆమోదించింది. అనంతరం బ్యాంకులకు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేసుకునేందుకు అనుమతి కూడా ఇచ్చింది. త్వరలోనే బ్యాంకులు తమ ఖాతాదారులు చేసే యూపీఐ ట్రాన్సాక్షన్లపై మోత మోగించేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే దీనిపై విమర్శలు వస్తుండటంతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అవి వ్యాపారులకేనని, వ్యక్తిగత ఖాతాదారులకు కాదని వివరణ ఇచ్చారు. అయినా దీనిపై దుమారం ఆగడం లేదు. ఇంతకీ జనంలో ఈ ఆందోళన వెనుక కారణాలేంటో చూద్దాం..యూపీఐ ఛార్జీల మోతపై జనంలో వ్యక్తమవుతున్న ఆందోళన వెనుక కొన్ని సహేతుక కారణాలు కనిపిస్తున్నాయి. వీటిలో ప్రధానమైనది ప్రత్యక్షంగా వ్యక్తులు చేసే యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేయబోమని కేంద్రం చెప్తున్నప్పటికీ వ్యాపారాలపై విధించే ఛార్జీల్ని వారు సహజంగానే కస్టమర్లపై బాదేందుకు ప్రయత్నిస్తారు. అప్పుడు యూపీఐ ఛార్జీల మోత భారం మోయాల్సింది కస్టమర్లే అవుతారు తప్పవ్యాపారులు కాదు. ఇది జనంలో నెలకొన్న ప్రధానమైన ఆందోళన.అలాగే గతంలో జీఎస్టీ విధానం తెచ్చినప్పుడు కూడా ఇది కేవలం వ్యాపారులకు ఉద్దేశించిందే తప్ప వ్యక్తులపై లేదా కస్టమర్లపై ఎలాంటి భారం ఉండదని కేంద్రం ఊదరగొట్టింది. కానీ వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న జీఎస్టీని హోటళ్ల నుంచి ప్రతీ వ్యాపారీ వినియోగదారుకే బహిరంగంగానే బదిలీ చేస్తున్నాడు. దీంతో జీఎస్టీ వ్యాపారులకే అన్న భ్రమ తొలగిపోయింది. ఇదే కోవలో టీడీఎస్ (ఉద్యోగుల జీతాల్లో నుంచి ముందే పన్ను వసూలు చేసే విధానం) అమల్లోకి తెచ్చినప్పుడు కూడా ఇది కేవలం యాజమాన్యాలకే అన్నారు. కానీ ఇప్పుడు

టీడీఎస్ ను ఉద్యోగుల ఖాతాల్లో నుంచే సంస్థలు నెలలవారీగా కోత పెడుతున్నాయి. ఇలా ఏడాది పొడవునా సంస్థలు పెట్టే పన్నుల కోతను సదరు ఉద్యోగి ఐటీ రిటర్న్ దాఖలు చేసినప్పుడు క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఇదొక్కటే ఇక్కడ ఊరట. ఈ నేపథ్యంలో యూపీఐ ఛార్జీల్ని జీఎస్టీ, టీడీఎస్ విధానాలతో జనం పోలుస్తున్నారు.

పంచారామ క్షేత్రాలకు మహర్దశ.. కేంద్రానికి ఎంపీ సానా సతీష్ బిగ్ ప్రతిపాదన!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, ఏపీ డెస్క్ :
తెలుగు నేలపై అత్యంత పవిత్రంగా భావించే పంచారామ క్షేత్రాలను జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ఐదు దివ్య క్షేత్రాలను కలిపి 'జాతీయ టెంపుల్ టూరిజం – పంచారామ శివ టెంపుల్ సర్క్యూట్'గా అభివృద్ధి చేయాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను నేరుగా కలసి ప్రత్యేక వినతిపత్రంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను అందజేశారు.

స్వదేశ్ దర్శన్ 2.0లో చోటు కల్పించాలి:
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వదేశ్ దర్శన్ 2.0' పథకం కింద ఈ పంచారామ క్షేత్రాలను చేర్చాలని ఎంపీ ప్రతిపాదించారు. అమరావతి (అమరారం), ద్రాక్షారామం, భీమవరం (సోమారం), సామర్లకోట (కుమారారామం), పాలకొల్లు (క్షీరారామం) పుణ్యక్షేత్రాలను ఒకే ఆధ్యాత్మిక సర్క్యూట్‌గా మలిచితే దేశవ్యాప్తంగా భక్తులు,

పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని వివరించారు. ఇప్పటికే ఉన్న బౌద్ధ, కృష్ణ సర్క్యూట్‌ల తరహాలోనే ఈ 'పంచారామ శివ సర్క్యూట్'కు జాతీయ గుర్తింపు తేవాలని, ఇందుకోసం తక్షణమే సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నాలుగు లేన్ల రహదారులు.. మెరుగైన మౌలిక వసతులు:
ఈ ఆధ్యాత్మిక యాత్ర భక్తులకు సులభతరం కావాలంటే రవాణా సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఎంపీ సానా సతీష్ స్పష్టం చేశారు. అందుకోసం అమరావతి–ద్రాక్షారామం, సామర్లకోట–ద్రాక్షారామం, పాలకొల్లు–భీమవరం మార్గాలను నాలుగు లేన్ల రహదారులుగా విస్తరించాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, ఎన్‌హెచ్‌ఏఐతో సమన్వయం చేసుకోవాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటితో పాటు ప్రాచీన ద్రాక్షారామ క్షేత్రంలోని చారిత్రక శాసనాల పరిరక్షణకు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, డిజిటల్ డాక్యుమెంటేషన్, పార్కింగ్ మరియు డిజిటల్ గైడెన్స్ వంటి ఆధునిక వసతులు కల్పించాలని ప్రతిపాదించారు.

స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొండంత తోడ్పాటు
పంచారామాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా మారిస్తే గోదావరి జిల్లాలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక రంగం పుంజుకోవడమే కాకుండా, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ తెలిపారు. ఎంపీ అందించిన ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంతో సానుకూలంగా స్పందించారని, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. గోదావరి ప్రాంతాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

ఆహారకల్తీ ముఠాలపై కూంబింగ్..
100మంది పోలీసులతో ఎన్ఫోర్స్మెంట్ టీం: డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, తెలంగాణ డెస్క్ :
తెలంగాణ రాష్ట్రంలో ఆహార కల్తీ విపరీతంగా పెరిగిపోయింది. ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన దాడులలో 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు, హానికర రసాయనాలు, ఫ్యాబ్రిక్ డై లు, టాల్కం పౌడర్ లు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. హెచ్ ఫాస్ట్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల్లో వందల సంఖ్యలో కేసులు నమోదుచేసి టన్నుల కొద్ది కల్తీ పదార్థాలను సీజ్ చేశారు. ఆహార కల్తీ ముఠాలపై కూంబింగ్: డీజీపీ సీవీ ఆనంద్ అంతేకాదు ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, భారత న్యాయ సంహిత సెక్షన్ 110 క్రింద హత్యాయత్నం కేసులు కూడా నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కల్తీ విపరీతంగా పెరిగిన క్రమంలో ఆహార కల్తీ ముఠాలపై కూంబింగ్ ప్రకటించారు తెలంగాణా డీజీపీ సీవీ ఆనంద్. ఆహార కల్తీ సమస్య నివారణకు సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఆహార కల్తీ నివారణకు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్

ఆహార కల్తీ నియంత్రణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆహార కల్తీపై కూంబింగ్ లో భాగంగా అడుగడుగునా జల్లెడ పడతాం అన్నారు. ఈ విభాగానికి వంద మంది పోలీసులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఫుడ్ ఇన్స్పెక్టర్ల వ్యవస్థను, డ్రగ్ కంట్రోల్ అథారిటీని ఒకే గొడుగు కిందకి తీసుకు వస్తున్నట్లు, దీని ద్వారా సంబంధిత శాఖలలో సమన్వయం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

క్యాన్సర్ కేసుల పెరుగుదలతో నిర్ణయం:
రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ముఖ్యమంత్రి ఆహార కల్తీని అరికట్టడం పైన కృత నిశ్చయంతో ఉన్నారని డిజిపి సీవీ ఆనంద్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే పోలీసు శాఖ ఆహార కల్తీ ముఠాల పైన ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కల్తీ ముఠాల పైన ఉక్కుపాదం మోపేందుకు రెడీ అయిందని వెల్లడించారు. త్వరలో "టీసేఫ్" పేరుతో కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

టీ సేఫ్ వ్యవస్థ ద్వారా తనిఖీలు, విశ్లేషణ:
టీ సేఫ్ వ్యవస్థ ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తారని, నమూనాలను సేకరించి విశ్లేషణ చేస్తారు అన్నారు. క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే కఠిన వైఖరి అవలంబిస్తున్నట్టు డిజిపి సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడానికి, కల్తీని నివారించడానికి తమ వంతుగా కల్తీ పైన పోలీస్ యుద్ధం కొనసాగుతుందన్నారు.

27 ఏళ్లీ తర్వాత అరుదైన సంపూర్ణ సూర్య గ్రహణం! 100 కోట్ల మంది చూడబోయే అద్భుతం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :
ఖగోళ ప్రియులకు, సామాన్య ప్రజలకు అత్యంత అరుదైన విజువల్ ఫీస్ట్ అందుబాటులోకి రాబోతోంది. సుదీర్ఘమైన 28 నెలల విరామం తర్వాత భూమిపై 'సంపూర్ణ సూర్య గ్రహణం' సంభవించబోతోంది. 2024 ఏప్రిల్ 8న ఉత్తర అమెరికా ఖండంలో కనిపించిన ఆఖరి సంపూర్ణ గ్రహణం తర్వాత మళ్లీ ఇప్పుడు ఆగస్టు 12న ఈ అరుదైన ఖగోళ ఘట్టం ఆవిష్కృతం కానుంది. ముఖ్యంగా యూరప్ ఖండానికి ఇది ఎంతో ప్రత్యేకమైన సంఘటన కానుంది.

27 ఏళ్ల తర్వాత ఐరోపాలో అద్భుతం!
సాధారణంగా భూమిపై ప్రతి 16 నెలలకు ఒకసారి ఎక్కడో ఒకచోట సంపూర్ణ సూర్య గ్రహణం ఏర్పడుతున్నప్పటికీ.. ఈసారి మాత్రం సుదీర్ఘ నిరీక్షణ తప్పలేదు. అందులోనూ ప్రధాన ఐరోపా ఖండంలో 1999 ఆగస్టు 11 తర్వాత, అంటే దాదాపు 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ఇప్పుడు సంపూర్ణ సూర్య గ్రహణం కనిపించబోతోంది. నాటి నుంచి ఇప్పటివరకు రష్యా, జార్జియా, నార్వే ప్రాంతాల్లోని సుదూర ఐలాండ్స్‌కు మాత్రమే ఇది పరిమితం కాగా.. ఇప్పుడు యూరప్‌లోని మెయిన్ ల్యాండ్ ప్రాంత ప్రజలు దీనిని వీక్షించనున్నారు.

పగలే రాత్రిలా మారే 'మ్యాజికల్' దృశ్యం!
సూర్యుడు, భూమికి మధ్యలోకి చందమామ నేరుగా వచ్చి.. సూర్య బింబాన్ని పూర్తిగా కప్పివేసినప్పుడు ఈ సంపూర్ణ సూర్య గ్రహణం ఏర్పడుతుంది. గ్రహణం సమయానికి చేరినప్పుడు కొన్ని నిమిషాల పాటు మిసమిసలాడే సూర్యకాంతి మాయమై, చీకటి అలుముకుంటుంది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గిపోతాయి. నక్షత్రాలు ఆకాశంలో మెరుస్తాయి. చందమామ నల్లటి నీడ వెనుక సూర్యుడి వెలుపలి వలయమైన 'కరోనా' కిరీటంలా ప్రకాశిస్తూ కనిపిస్తుంది. ఈ సుందర దృశ్యాన్ని కళ్లారా చూడటం ఒక అరుదైన అనుభూతి.

దాదాపు 100 కోట్ల మంది వీక్షించే అవకాశం!
అంతర్జాతీయ జనాభా గణాంకాల ప్రకారం.. ఈ

గ్రహణాన్ని ప్రపంచవ్యాప్తంగా దాదాపు 98 కోట్ల (980 మిలియన్) మంది పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ చూసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇందులో దాదాపు 1.5 కోట్ల మంది సూర్యుడు పూర్తిగా కనపడని 'పాత్ ఆఫ్ టోటాలిటీ' మార్గంలో నివసిస్తున్నారు. సూర్యుడి అయస్కాంత క్షేత్రం, కరోనా తీవ్రత, అంతరిక్ష వాతావరణాన్ని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ఖగోళ శాస్త్రవేత్తలు ఈ అరుదైన అవకాశాన్ని ఉపయోగించుకోనున్నారు.

మాజీ సర్పంచ్ సంజీవ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు.

మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తో కలిసి నివాళులు అర్పించారు.

జహీరాబాద్, జులై 07, హైదరాబాద్ పల్స్ న్యూస్:
ఝరాసంగం మండల బీడెకన్నె గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ్ భౌతికకాయానికి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ లింగివకుమార్‌లి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని, స్వయంగా పాడె మోసి తమ సంతాపాన్ని తెలియజేశారు.సంజీవ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.

రాజపేట నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి.తక్కియుద్దీన్

శాంతిభద్రతల విషయంలో మండల ప్రజలు సహకరించాలి.....
ఎస్ఐ ఎండి. తక్కియుద్దీన్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఎండి తక్కియుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్ఐ గా పనిచేసిన వై.లింగారెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో తక్కియుద్దీన్ నియమితులయ్యారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తక్కియుద్దీన్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. శాంతిభద్రతల విషయంలో మండల ప్రజలు సహకరించాలని కోరారు.నేరాల నియంత్రణతో పాటు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో చేనేత కళాకారులకు సన్మానం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండల భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్ బిర్రు సురేశ్ అధ్యక్షతన చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు కాయితి బాలిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, పొన్న సంపత్, చిగుల్లా బీరయ్య, బూర్గు శేకర్ రెడ్డి, ఉపసర్పంచ్ బోడిగే కర్ణాకర్, పులిగిల్ల నరసింహులు, రేగొండ మాదవులు, బల్ల కృష్ణ, బిళ్ళ ప్రభు, బిర్రు బాలకృష్ణ, నక్క మాధవులు, పెంట హరికృష్ణ, గడ్డం కృష్ణ, బొడ్డు లక్ష్మణ్, పొన్న సంతోష్, బెజిగం శ్రీను, నాగపురి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

బి.పి మండల్ స్ఫూర్తితో చట్టసభల్లో ఒబిసి ల వాటా సాధిద్దాం

ఆధిపత్య దోపిడి కుల రాజకీయ పార్టీలను చిత్తుగా ఓడించాలి

బిసి లు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదిగిన నాడే విముక్తి

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, తెలంగాణ బ్యూరో : దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఇతర వెనుకబడిన వర్గాలు (ఒబిసి) ల సుదీర్ఘ పోరాటం వల్ల నియమించబడిన మండల్ కమీషన్ నివేదికలోని ఒక అంశమైన విద్య, ఉద్యోగాల్లో ఒబిసి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని పార్లమెంటులో ఆనాటి ప్రధాని వి.పి సింగ్ ప్రకటించిన రోజును (ఆగస్టు 7) ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం ఒబిసి ప్రజలు బి.సి ల స్వాభిమాన దినోత్సవంగా, మండల్ డే జరుపుకుంటారు. ఆ సందర్భంగా ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద బి.పి మండల్ చిత్రపటానికి దండ వేసి నివాళులు అర్పించి వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. సాయిని నరేందర్ మాట్లాడుతూ... 1980 లో సమర్పించిన బి.పి మండల్ కమీషన్ నివేదికను పదేళ్ల తర్వాత 1990 ఆగష్టు 7 న ఆనాటి ప్రధాని వి.పి సింగ్ అమలు చేయడానికి పార్లమెంటులో ప్రకటించగానే దేశంలోని రాజకీయ పార్టీలన్నీ గగ్గోలు పెట్టాయని. పీడిత ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీలు

సైతం మండల్ కు వ్యతిరేకంగా, ఒబిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాటం చేసినాయని, మీడియా మొత్తం మండల్ వ్యతిరేక ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చినారని అన్నారు. జనతాదళ్ ప్రభుత్వానికి బయట నుండి మద్దతు ఇస్తున్న బిజెపి తన మద్దతును ఉపసంహరించుకుని జనతాదల్ ప్రభుత్వాన్ని కూలదోసిందని, తన ప్రభుత్వం కూలిపోతుందని తెలిసి కూడా అనాటి జనతాదళ్ పార్టీ, ప్రధాని వి.పి సింగ్ ఒబిసి రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. అలాంటి ప్రత్యేక దినాన్ని ఉత్సవంగా జరుపుకోవడమే కాకుండా మండల్ డే స్ఫూర్తితో బి.సి హక్కుల సాధనకు బహుజన సమాజం ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని అన్నారు. బి.సి రిజర్వేషన్ల విషయంలో, జనగణన విషయంలో బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు మోసం చేశాయని, ఉత్పత్తి శక్తిగా ఉన్న ఒబిసి సమాజం రాజకీయ శక్తిగా ఎదిగిన రోజునే రాజ్యాధికారం, సామాజిక న్యాయం, చట్టసభల్లో వాటా సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి మాట్లాడుతూ.. బి.సి సమాజం నుండి ఎదిగిన మేధావులు, లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపారస్థులు బి.సి హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని అన్నారు. ఐక్య ఉద్యమాలతో దేశ వ్యాప్త ఉద్యమం చేసిన నాడే మండల్, వి.పి సింగ్ లాంటి త్యాగధనుల ఆశయాలు సాధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ బహుజనుల విముక్తి కోసం దేశంలో జరిగిన పోరాటాలను అధ్యయనం చేయాలని, మహాత్మ జ్యోతిరావు పూలే మొదలు కాన్షీరామ్ వరకు మహనీయుల పోరాట మెలుకువలను తెలుసుకోవాలని, ప్రతి ఒక్క బి.సి నాయకుడు మండల్ నివేదికను అధ్యయనం చేసి వి.పి సింగ్ లాగా ధైర్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధాన్ని అమ్ముకున్నంత కాలం బి.సి సమాజం బానిసలుగానే బతకాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లన్న, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జన్ను పద్మ, వివిధ సంఘాల నాయకులు తుమ్మ తిరుపతి, అంకేశ్వరపు రాంచందర్, సద్గుణ, సూరం నిరంజన్ పటేల్, స్వరూప, జల్లెల కృష్ణమూర్తి, మీరాస్వామి యాదవ్, సురేఖ, బైరి దీప, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఇక ఆ దేశం నుంచే భారత్ కు 67 శాతం ఎల్పీజి..! కేంద్రం సంచలన ప్రకటన..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :
ఇరాన్ వార్ తర్వాత అంతర్జాతీయంగా లెక్కలు మారిపోతున్నాయి. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి మీదుగా మనకు ఎల్పీజీ నౌకలు ఆలస్యం అవుతుండటం, అటు అమెరికాతో పెరుగుతున్న వాణిజ్య బంధం వంటి కారణాలతో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో అమెరికా నుంచి ఏకంగా 67 శాతం ఎల్పీజీ దిగుమతి చేసుకోబోతున్నట్లు కేంద్రం ఇవాళ సంచలన ప్రకటన చేసింది.గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితంగా అమెరికా మన దేశానికి అతిపెద్ద ఎల్పీజీ సరఫరాదారుగా అవతరించిందని కేంద్రం పేర్కొంది. మన ఎల్పీజీ అవసరాలలో కొంత మాత్రమే అమెరికా నుండి తీసుకోవాలని భారత్ మొదట్లో అనుకుందని, అయితే ఇప్పుడు దాన్ని భారీగా పెంచినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. దేశం యొక్క ఎల్పీజీ అవసరాలలో సుమారు 10 శాతం అమెరికా నుండి దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం ఈ ఏడాది ప్రారంభంలో నిర్ణయించిందని, అయితే ఇరాన్ వార్, హార్ముజ్ జలసంధి వ్యవహారాలతో దీనికి సంబంధం లేదన్నారు.కానీ ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల ఫలితంగా.. ఇవాళ మన ఎల్పీజీ దిగుమతులలో అమెరికా వాటా సుమారు 67 శాతానికి పెరిగినట్లు చెప్పడానికి సంతోషిస్తున్నట్లు హర్దీప్ పూరీ తెలిపారు. చమురు, ఎల్పీజీని వివిధ దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నప్పటికీ, తాజా పరిస్థితుల్లో అమెరికా ఎల్పీజీ వాటా మాత్రం 67 శాతానికి చేరిందన్నారు. మన గ్యాస్ సరఫరాదారులను వైవిధ్యపరచడం అనేది ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి, ఒకే ప్రాంతంపై అధికంగా ఆధారపడటం వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించడానికి ఓ మార్గంగా కేంద్రం భావిస్తోంది. అందుకే రిస్క్ లేని అమెరికా వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ను సందర్శించిన గీతం విద్యార్థులు

క్షిపణి సాంకేతికపై ప్రత్యక్ష అవగాహన

పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల విద్యార్థులు, భారతదేశంలోని ప్రముఖ రక్షణ ఉత్పాదక సంస్థలలో ఒకటైన భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ను సందర్శించి, భారతదేశపు అధునాతన క్షిపణి సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహనతో పాటు విలువైన పారిశ్రామిక అనుభవాన్ని పొందారు.ఈ పర్యటన సందర్భంగా, విద్యార్థులు ఆధునిక క్షిపణి సాంకేతికతలపై ఒక విజ్ఞానదాయక సదస్సులో పాల్గొన్నారు. అలాగే వారికి మిలన్, కొంకుర్స్, ఇన్వర్, కొంకుర్స్-ఎం వంటి ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి వ్యవస్థల గురించి బీడీఎల్ అధికారులు పరిచయం చేశారు. అంతే కాకుండా, ఆస్ట్రా గగనతల క్షిపణి, దానిని ఎస్.యూ-30, మిరాజ్ యుద్ధ విమానాలలో అనుసంధానించడం గురించి తెలుసుకునే అవకాశం కూడా వారికి లభించింది.గీతం విద్యార్థి బృందం బీడీఎల్ లోని ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాన్ని పర్యటించి, అక్కడ అత్యంత కచ్చితత్వంతో కూడిన సీ.ఎన్.సీ. మెషిన్లు, కీలకమైన క్షిపణి భాగాల ఉత్పత్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొంకుర్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థ ప్రత్యక్ష ప్రదర్శన, క్షిపణి అసెంబ్లీ విభాగాన్ని

సందర్శించడం ద్వారా, అధునాతన క్షిపణి వ్యవస్థల తుది అసెంబ్లీ, మోహరింపు యంత్రాంగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగింది.రక్షణ ఇంజనీరింగ్, ప్రెసిషన్ మ్యానుప్యాక్చరింగ్, ఆటోమేషన్, స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలపై విద్యార్థుల అవగాహనను గణనీయంగా పెంచింది. అదే సమయంలో, తరగతి గది అభ్యాసాన్ని పారిశ్రామిక అనుభవంతో అనుసంధానించడం ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది.గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయంతో జరిగిన ఈ పారిశ్రామిక పర్యటన, 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులకు భారతదేశపు స్వదేశీ క్షిపణి ఉత్పాదక సాంకేతికతలు, అధునాతన రక్షణ ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది.గీతం విద్యార్థి బృందాన్ని బీడీఎల్ మానవ వనరుల విభాగాధిపతి

గంగయ్య స్వాగతించగా, అదే విభాగానికి చెందిన శిక్షణాధికారి నందని, ఇతర అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి బీడీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నాగేశ్వరరావు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సమష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.బీడీఎల్ యాజమాన్యం, సాంకేతిక నిపుణులు చూపిన ఆత్మీయ ఆతిథ్యానికి, అలాగే విద్యార్థులకు సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించినందుకు గీతం బృందం కృతజ్ఞతలు తెలియజేసింది. పారిశ్రామిక సందర్శనను విజయవంతంగా నిర్వహించి, భారతదేశ రక్షణ సాంకేతిక రంగంలో అనుభవపూర్వక అభ్యాసానికి వీలు కల్పించినందుకు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

బీజేపీ ఆధ్వర్యంలో చేనేత కళాకారులకు సన్మానం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండల భారతీయ జనతా పార్టి బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్ బిర్రు సురేశ్ అధ్యక్షతన చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు కాయితి బాలిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, పొన్న సంపత్, చిగుల్లా బీరయ్య, బూర్గు శేకర్ రెడ్డి, ఉపసర్పంచ్ బోడిగే కర్ణాకర్, పులిగిల్ల నరసింహులు, రేగొండ మాదవులు, బల్ల కృష్ణ, బిళ్ళ ప్రభు, బిర్రు బాలకృష్ణ, నక్క మాధవులు, పెంట హరికృష్ణ, గడ్డం కృష్ణ, బొడ్డు లక్ష్మణ్, పొన్న సంతోష్, బెజిగం శ్రీను, నాగపురి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎంఆర్పీఎస్ నాయకులు

మానవ హక్కుల కోసం పోరాడిన మహానేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానేత, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తిదాత అయిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, పేర్కొన్నారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని మహనీయ డా, బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముస్లిం మహిళ తన కుమార్తె గుండె జబ్బుతో బాధపడుతూ వైద్యానికి లక్షల రూపాయలు అవసరమవుతున్నాయని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆశ్రయించిందని తెలిపారు. ఆమె బాధను తెలుసుకున్న మందకృష్ణ మాదిగ ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, పేదలకు ఉచిత వైద్యం అందించాలంటూ నిరంతర పోరాటం చేశారని పేర్కొన్నారు. 2004లో వేలాది గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నపిల్లలతో హైదరాబాద్లో చేపట్టిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించారని గుర్తుచేశారు. ఎంఆర్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల రిజర్వేషన్ల కోసమే కాకుండా సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూడా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయించడం, తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ కోటా పెంపు, మహిళలపై అత్యాచారాల నిరోధానికి ఫాస్ట్ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాల్లో కూడా ఎంఆర్పీఎస్ కీలక పాత్ర

పోషించిందని పేర్కొన్నారు. ఎక్కడ పేదలకు అన్యాయం జరిగినా ఎంఆర్పీఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ నాయకులు ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ,పట్టణ ఇంచార్జీ పుల్లూరి రవి మాదిగ, సీనియర్ నాయకులు పాకాల హరీష్ మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, గ్యార భిక్షపతి మాదిగ,కంతి ఉమేష్ మాదిగ, గ్యాదపాక రాజు మాదిగ, కంతి బన్నీ మాదిగ, కంతి భాను మాదిగ, పుట్టల సాగర్ మాదిగ, గ్యార సిద్దులు మాదిగ, కందుల కుమార్ మాదిగ, పంగ దశరథ మాదిగ, సైదాపురం రవి మాదిగ, కేశవులు మాదిగ, కల్లెం రవి మాదిగ, సూర్యనారాయణ మాదిగ, ఎల్లయ్య మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లి డివిజన్‌లో రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించిన చింతల సాయికుమార్

ఆగష్టు 07, కొంపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :

దూలపల్లి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా స్థానిక నాయకుడు చింతల సాయికుమార్ ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మతు పనులు చేపట్టారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారులను మరమ్మతు చేయించి వాహనదారులు, స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించే చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతల సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, రహదారుల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 07, నర్సింహులపేట :
నర్సింహులపేట మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుడు చేనేత రంగానికి విశేష సేవలందించిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్, మండల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ మాట్లాడుతూ.. నేత కార్మికులు అనేక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం చేనేత రంగానికి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను దారిలించి నేతన్నను బ్రతికించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మేకల యాకయ్య, యూత్ నాయకుడు బాల్య శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్,వెన్నం వెంకన్న, కొండబత్తిని రమేష్, పెండెం యాదగిరి, పాము వెంకన్న, కోట వెంకన్న, కస్తూరి వెంకన్న, మేకల సుధాకర్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు దరఖాస్తు గడువు పొడిగింపు

NAVODAYA VIDYALAYA SAMITI
An Autonomous Organization under Ministry of Education
B-15, Sector-62, Gautam Buddha Nagar
Noida, Uttar Pradesh-201309

NOTIFICATION FOR EXTENSION OF LAST DATE
FOR SUBMISSION OF APPLICATIONS FOR CLASS VI JNVST-2027
AND
OPENING OF CORRECTION WINDOW

Online Registration portal for Jawahar Navodaya Vidyalaya Selection Test (JNVST)-2027 for admission to class VI for the session (2027-28) is live since 07.07.2026. **The last date of submission of online application is further extended up to 10.08.2026.** The candidates may apply free of cost by visiting the NVS website https://navodaya.gov.in/ and https://cbseitms.rcil.gov.in/nvs/

The correction window will remain opened on **11.08.2026** to **12.08.2026.** Registered candidates can make necessary corrections in the fields of **Medium of Exam/Category/Gender/Area/Disability** only.

ISSUED BY NAVODAYA VIDYALAYA SAMITI

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సిద్దిపేట జిల్లా:
వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2027- 28 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సౌలభ్యం కొరకు పరిపాలనా కారణాల రీత్యా ఆగస్టు10 వ తేదీ (సోమ వారం) వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి (2026 -27) చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ద్రువపత్రం, ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చు. ఆగస్టు10, 2026 (సోమ వారం) చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రవేశ ఎంపిక పరీక్ష నవంబర్ 28వ తేదీ (నాలుగవ శనివారం) నాడు నిర్వహించబడుతుంది.

రామకోటి రామరాజు చిత్రించిన చేనేత చిత్రం అద్భుతం

గజ్వేల్ ఏసీపీ నర్సింలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, గజ్వేల్ :
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మొగ్గంపై నేతన్న నేస్తున్న చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు సృజనాత్మకత అమోఘమని గజ్వేల్ ఏసిపి నర్సింలు స్పష్టం చేశారు. శుక్రవారం ఏసిపి కార్యాలయంలో రామకోటి రామరాజు రూపొందించిన చేనేత చిత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.జాతీయ అవార్డు గ్రహిత రామరాజు మూడు దశాబ్దాలుగా వివిధ రంగాల్లో శ్రమిస్తుండగా, ఆయనపై భగవంతుడి కృప, ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. చేనేతకు పెద్దపీట వేయాలనే ఆయన భావన మంచిది కాగా, కోటి తలంబ్రాల దీక్ష, ముత్యాల తలంబ్రాల పంపిణి లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి రామభక్తుడిగా, అపర రామదాసుగా కీర్తించబడాలని వివరించారు.

యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధిపై
ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదగిరిగుట్ట పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు ఉదయం యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాతగుట్ట రోడ్డు, బీసీ కాలనీ, నల్లచెరువు, అంగడి బజార్, బాలికల వసతి గృహం, పెద్దమోరి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విస్తృతంగా పర్యటించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

నల్లచెరువు అభివృద్ధి పనుల పరిశీలన
ముందుగా నల్లచెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు అభివృద్ధి పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పాతగుట్ట రోడ్డు పనుల పరిశీలన
పాతగుట్ట రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న గోడ సమస్య పరిష్కరించి అక్కడ నిర్మించిన సీసీ రోడ్డు పనులను, సమీపంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం పెద్దమోరి ప్రాంతానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు. పట్టణంలో డ్రైనేజీ, రహదారులు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
బీసీ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి అల్పాహారం
అనంతరం బీసీ కాలనీలోని బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అక్కడ విద్యార్థులకు కుర్చీలు, ప్లేట్లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత కొద్దిరోజుల క్రితం మంత్రివర్యులు కొండ సురేఖ విద్యార్థుల కోరిక మేరకు అడగగానే యాదగిరిగుట్ట డిఎస్పి శ్రీనివాస్ నాయుడు కుర్చీల కోసం సహకరించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి చదువు, వసతి, భోజనం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం చేశారు. విద్యార్థుల కోసం స్వయంగా వడ్డించడం ద్వారా వారితో ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అనువైన స్థల పరిశీలన
ఆ తర్వాత యాదగిరిపల్లి, అంగడి బజార్ ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాల కోసం ఎమ్మెల్యే పరిశీలన చేశారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలో కార్యాలయం నిర్మించేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని అవసరమైన స్థల సేకరణ చేపట్టి, అనువైన ప్రదేశంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

పాతగుట్టలో ప్రజల సమస్యలపై ఆరా
అనంతరం పాతగుట్ట ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

గౌడ్ అన్నలతో ఆత్మీయంగా ఎమ్మెల్యే
పాతగుట్ట వద్ద ఉన్న కల్లు కాంపౌండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గౌడ్ అన్నలతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి కోరిక మేరకు కల్లును స్వీకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గౌడ్ వృత్తిదారుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ మార్నింగ్ వాక్ ద్వారా యాదగిరిగుట్ట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

బీరంగూడలో యువకుడిపై కత్తులతో దాడి

అమీన్ పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07 : అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ శ్రీరామ్‌నగర్ కాలనీలో యువకుడిపై కత్తులతో దాడి ఘటన కలకలం రేపింది. మిత్రుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన బండారి అరవింద్‌పై సుమారు పది మంది వ్యక్తులు కత్తులతో దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు కొంతమందిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత వడ్డెర సంఘం నాయకులు పోలీసులను కోరారు.

పోలీసుల వివరాల ప్రకారం..
ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి నిందితులను గుర్తించామని అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు.అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవి, ఆల్ ఇండియా

ఉపాధ్యక్షుడు వేముల దశరథ్, ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వేముల మధుసూదన్, నాంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు వల్లపు మల్లికార్జున్ తదితరులు పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుడు: బండారి అరవింద్, శ్రీరామ్‌నగర్ కాలనీ, బీరంగూడ.

ప్రజలకు సంక్షేమ సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సంగారెడ్డి ప్రతినిధి:
ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య, తాగునీరు, సంక్షేమ సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి వాటి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య, ఆరోగ్యం, విద్య, తాగునీరు, వ్యవసాయం, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖల పనితీరు, పథకాల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు.

వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి...:
జిల్లాలో వైద్య సేవల బలోపేతంపై చర్చించిన మంత్రి, జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ స్థానంలో నకిలీ వ్యక్తి విధులు నిర్వహించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో వైద్యుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని డీసీ హెచ్ఎస్, ఆసుపత్రి సూపరింటెండెంట్లను ఆదేశించారు. కంకోల్, సింగితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని, బర్దిపూర్, సుల్తాన్‌పూర్, నేరడిగుంట పీ హెచ్ సీ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జహీరాబాద్ ఎంసీహెచ్‌లను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంగారెడ్డి జీజీహెచ్ లో మందులు, పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల కేసుల వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరికరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.

విద్య, సంక్షేమంపై ఆదేశాలు..:
విద్యా రంగంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేజీబీవీ లు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, పీ హెచ్ సీ లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, డ్రైనేజీ, మరుగుదొడ్ల సౌకర్యాలు పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రేషన్, తాగునీటిపై సమీక్ష:
ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో

పర్యటించనున్న నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించిన మంత్రి, మంజీర, సింగూరు ప్రాజెక్టుల నీటిమట్టాలు, బోరంచ, భూసారెడ్డిపల్లి ఇంటెక్ వెల్‌ల ద్వారా సరఫరా వివరాలు తెలుసుకున్నారు. సరిపడు వర్షాలు పడని పక్షంలో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దమ్ముంటే చర్చకు రా... ఎమ్మెల్యే కి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సవాల్

మాటలు కాదు... ఆధారాలతో వస్తా. నా సవాల్ స్వీకరించే దమ్ము నీకుందా ఎమ్మెల్యే

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 07, నారాయణ ఖేడ్ :

భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి. మిషన్ భగీరథ గురించి నిన్న విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలన్నీ పూర్తిగా అవాస్తవాలు, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.“వాస్తవాలు తెలియకుండా అబద్ధపు ఆరోపణలు చేయడం కాదు ఎమ్మెల్యే ... ముందు పెద్దరెడ్డిపల్లి పంప్ హౌస్‌ను నిలిపివేసి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు నిరంతర తాగునీరు అందించండి. అప్పుడు మిషన్ భగీరథ విలువ ఏమిటో మీకే తెలుస్తుంది” అని అన్నారు.మీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై కాదు, కమిషన్ల రాజకీయాలపై దృష్టి పెట్టిందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులను అడ్డుకోవడం, ప్రజలకు అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేయడం, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై, మా నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని ధ్వజమెత్తారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో గ్రామానికి గ్రామం, తండాకు తండా స్వచ్ఛమైన తాగునీరు అందించిన ఘనత మిషన్ భగీరథదేనని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేము నిర్మించిన వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, పైపులు అవే ఉన్నా ప్రజలకు నీరు అందించలేని పరిస్థితి మీ అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు.అలాగే రైతుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు చేశామని తెలిపారు. కానీ నేడు ఎకరాకు పరిమితులు పెట్టి రైతులను తీవ్రంగా నష్టపరుస్తూ, పండించిన పంటలో కూడా కొంత మాత్రమే కొనుగోలు చేస్తామని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నెలల తరబడి డబ్బులు చెల్లించకుండా రైతులను ఆర్థికంగా కుంగదీస్తున్నారని మండిపడ్డారు.“అబద్ధపు ప్రచారాలతో, నిరాధార ఆరోపణలతో, బురదజల్లే రాజకీయాలతో నియోజకవర్గ ప్రజలను ఇక మభ్యపెట్టలేరు. మీ వద్ద నిజాలు ఉంటే ప్రజల ముందు బహిరంగ చర్చకు రండి. నేను చేసిన ప్రతి పని, మీరు చేసిన ప్రతి వైఫల్యం ఆధారాలతో సహా ప్రజల ముందు నిరూపిస్తాను. దమ్ముంటే నా సవాల్‌ను స్వీకరించండి ఎమ్మెల్యే “ అని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

డోర్నకల్ పట్టణ అధ్యక్షుడిగా కాలా సుమేర్ జైన్ నియామకం

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గంలోని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకాలను అధికారికంగా ప్రకటించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించడం, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాలా సుమేర్ జైన్‌ను నియమించారు. పార్టీ కోసం గత కొంతకాలంగా అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కార్యకర్తలను సమన్వయం చేయడంలో చురుకైన పాత్ర పోషించినందుకు ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కాలా సుమేర్ జైన్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని చెప్పారు. డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, సామాన్య కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ తరఫున నిరంతరం పోరాడడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. కాలా సుమేర్ జైన్ నాయకత్వంలో డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై ప్రజలకు చేరువవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

డోర్నకల్ మండల కాంగ్రెస్ పగ్గాలు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్‌కు

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ డోర్నకల్ నియోజకవర్గంలోని మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడం, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను చురుగ్గా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ నేపథ్యంలో డోర్నకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధత, కార్యకర్తలతో సమన్వయం, ప్రజా సమస్యలపై నిరంతర స్పందన, పార్టీ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తించిన అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పేర్కొన్నారు. నూతన బాధ్యతల సందర్భంగా డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాల్లో కాంగ్రెస్ శ్రేణులను మరింత చైతన్యవంతం చేసి, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ నియామకంపై మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అనుభవం, సేవా దృక్పథం కలిగిన నాయకుడికి బాధ్యతలు అప్పగించడం వల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

‘టాప్ గన్’ : బీహార్ చిన్నది.. భారత్‌కే గర్వకారణమైంది! ఎవరీ భావనా కాంత్?

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :



భారత ఎయిర్ ఫోర్స్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో మన మహిళా పైలట్లు సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారు. గగనతలంలో శత్రువుల గుండెల్లో నిద్రపోయే వ్యూహాలను రచించడంలో బీహార్‌కి చెందిన స్క్వాడ్రన్ లీడర్ భావనా కాంత్ సరికొత్త మైలురాయిని అధిగమించారు. గ్వాలియర్‌లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ‘టాక్టిక్స్ అండ్ ఎయిర్ కాంబాట్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్’ అందించే ‘ఫైటర్ కాంబాట్ లీడర్’కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన తొలి భారతీయ మహిళా ఫైటర్ పైలట్‌గా ఆమె చరిత్ర పుటల్లోకెక్కింది. దీనితో భారత వైమానిక దళానికి మొదటి మహిళా ‘టాప్ గన్’ పైలట్ లభించినట్లయింది.

అత్యంత కఠినమైన 20 వారాల శిక్షణ:

ఇది సాధారణ కోర్సు కాదు.. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన శిక్షణలలో ఒకటిగా దీనికి పేరుంది. ఏకంగా 20 వారాల పాటు సాగే ఈ అడ్వాన్స్‌డ్ కాంబాట్ ప్రోగ్రామ్‌కు ఎంతో ప్రతిభ ఉన్న కొద్దిమంది ఫైటర్ పైలట్లను మాత్రమే ఎంపిక చేస్తారు.అమెరికా నావికాదళంలో అత్యంత ప్రసిద్ధి చెందిన ‘టాప్ గన్’ కోర్సుతో దీన్ని పోలుస్తారు. అత్యంత కష్టతరమైన గగనతల పోరాట వ్యూహాలు, ఆపరేషన్ ప్లానింగ్, శత్రు స్థావరాలపై దాడులు చేయడం వంటి ఎన్నో సంక్లిష్టమైన విమాన విన్యాసాల్లో ఇందులో ట్రైనింగ్ ఇస్తారు. ఈ కోర్సు పూర్తి చేయడంతో భావనా కాంత్ ఇకపై యుద్ధ సమయంలో కీలకమైన ఎయిర్ మిషన్లకు నేతృత్వం వహించే స్థాయికి చేరారు.

మొదటి నుంచీ రికార్డుల పరంపర

బీహార్‌లోని దర్భంగా జిల్లాకు చెందిన భావనా కాంత్ ఇంజనీరింగ్ చదివారు. జూన్ 2016లో అవనీ చతుర్వేది, మోహనా సింగ్‌లతో కలిసి భారత వైమానిక దళంలో చేరిన తొలి మహిళా ఫైటర్ పైలట్ల బ్యాచ్‌లో ఆమె ఒకరిగా నిలిచారు. ఆ తర్వాత 2019లో పగటిపూట ఫైటర్ జెట్‌తో యుద్ధ మిషన్లను నిర్వహించడానికి అనుమతి పొందిన తొలి భారతీయ మహిళగా రికార్డు సృష్టించారు. మొదట్లో మిగ్-21 బైసన్ విమానాన్ని నడిపిన ఆమె, ఆ తర్వాత అత్యంత శక్తివంతమైన సుఖోయ్-30 యుద్ధ విమానాన్ని నడిపే స్థాయికి ఎదిగారు. అంతేకాకుండా 2021లో గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న తొలి మహిళా ఫైటర్ పైలట్‌గానూ, 2024 రిపబ్లిక్ డే ఫ్లైపాస్ట్‌లో విమానం నడిపి దేశ ప్రజల నీరాజనాలు అందుకున్నారు.

మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనం:

భారత రక్షణ రంగంలో మహిళలకు నానాటికీ ప్రాధాన్యం పెరుగుతోందనడానికి భావనా కాంత్ సాధించిన ఈ ఘనతే అతిపెద్ద ఉదాహరణ. సైనిక రంగంలో అత్యున్నత నాయకత్వ బాధ్యతలను స్వీకరించడంలో, కఠినమైన యుద్ధ వ్యూహాలను అమలు చేయడంలో మహిళలు ఎవరికీ తీసిపోరని ఆమె మరోసారి నిరూపించారు. ఆకాశంలో మన సరిహద్దులకు కాపలాగా ఉంటూ, దేశ యువతకు ముఖ్యంగా ఆడపిల్లలకు భావనా కాంత్ ఒక గొప్ప స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు.

మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

సాంప్రదాయ వస్త్రధారణ, బోనాల పాటలు, డప్పు చప్పుళ్లతో బోనాల సందడి

మేడిపల్లి, ఆగస్టు 07, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిదిలోని మేడిపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు చూపించే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. బోనం అంటే ఏమిటి? బోనాల పండుగను ఎందుకు జరుపుకుంటారు? మన సంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యత ఏమిటి? తదితర ముఖ్యమైన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా బోనాలను సిద్ధం చేసుకుని బడికి వచ్చారు. ఇక కొందరు విద్యార్థులు ధరించిన పోతురాజు వేషాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటూ ఆహ్లాదపరిచాయి. సాంప్రదాయ వస్త్రధారణ, బోనాల పాటలు, డప్పు చప్పుళ్లతో పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకల్లో ఏజీఎం నూర్ మహ్మద్ అలీ, కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్,ఆర్.ఐ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి మాలతి రెడ్డి, డీన్ మధుకర్, సీ బ్యాచ్ ఇంచార్జ్ మాలతి రావు తదితరులు పాల్గొన్నారు. వీరందరితో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను విజయవంతం చేశారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

అంగన్వాడీ టీచర్ గ్రామ సర్పంచ్ కస్తూరి బాయ్ ఇ. సత్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 07, నారాయణ ఖేడ్ :

తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్పంచ్ కస్తూరిబాయ్, అంగన్వాడీ టీచర్ ఇ. సత్య గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, మొదట వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ముర్రుపాలలో ఉండే పోషకాలు, రక్షణ పదార్థాలు శిశువు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయ పడతాయని వివరించారు. అందువల్ల శిశువుకు తల్లిపాలే ఇవ్వాలని, అవసరం లేకుండా డబ్బా పాలు ఇవ్వకూడదని తల్లులకు సూచించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలని, అదనపు ఆహారాన్ని ఏ విధంగా, ఎంత మోతాదులో ఇవ్వాలో తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ ఆరోగ్యానికి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శిరీష, ఆశ వర్కర్ మారుని భాయ్ అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

బీరంగూడ డివిజన్‌లో రూ.8.55కోట్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07:

నూతన కాలనీలకు రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యంఅమీన్పూర్‌లో శంకుస్థాపన; ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు. ప్రజల ఘన స్వాగతంలో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు ఘనంగా పాల్గొన్నారు.

ఓల్డ్ బోయినపల్లి 262 డివిజన్లో వన మహోత్సవం

రాజా రాజేశ్వరి నగర్లో మొక్కలు నాటిన ఎం.ఎం.సి. కమీషనర్

ఆగష్టు 07, ఆర్.ఆర్.నగర్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
తెలంగాణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వన మహోత్సవం 2026 కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 లో గల ఓల్డ్ బోయినపల్లి 262 డివిజన్ ప్రాంతంలోని రాజా రాజేశ్వరి నగర్లో మేడ్చల్ మల్కాజ్గిరి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. "ఒక్క మొక్క – ఒక్క ఊపిరి" అనే నినాదంతో రాజా రాజేశ్వరి నగర్ లోని రోడ్డు నెంబర్ 2 లో గల శివాలయం చుట్టూ ఉన్న ప్రతి ఇంటి వద్ద ఉన్నటువంటి చెట్టు సంరక్షణ కేంద్రాలలో (జాలి డబ్బాలలో) మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూ.బి.డి. విభాగం వారు సుమారు 300 మొక్కలను కాలనీలో ప్రజలకు పంపిణి చేసారు. అలాగే రాజా రాజేశ్వరి నగర్ హెచ్.ఏ.ఎల్ పార్కులో యూ.బి.డి ముఖ్య అధికారి అనిల్ కుమార్, రాజా రాజేశ్వరి నగర్ కాలనీ ప్రెసిడెంట్ చక్రపాణి, సూపర్ వైజర్ గణేష్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ డాకు నాయక్ యూ.బి.డి మేనేజర్ అనిల్ కుమార్, ఏ.ఈ సౌందర్య, ఎటమాలజీ సూపర్వైజర్ స్వామి, రామ్మి సూపర్వైజర్లు కాలనీ ప్రెసిడెంట్ చక్రపాణి, రాజు, యూ.బి.డి సూపర్ వైజర్ గణేష్, డివిజన్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సురారం అంబేద్కర్ భవన్‌లో సర్ ప్రక్రియపై సమీక్ష

ఆగస్టు 07, సూరారం, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
సురారం అంబేద్కర్ భవన్‌లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సురారం, షాపూర్‌నగర్, సాయిబాబా నగర్, గాజులరామారం డివిజన్లకు చెందిన బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి 293వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ హాజరై ఓటరు ధృవీకరణ, పెండింగ్ దరఖాస్తులు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన ఓటర్ల వివరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కోరుట్ల ఎస్సైగా శ్యామ్ రాజ్ బాధ్యతల స్వీకరణ

శాంతిభద్రతల పరిరక్షణ, చట్టల అమలుకై కృషి చేస్తానని వెల్లడి.

కోరుట్ల, ఆగస్టు 07, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్సైగా గాజుల శ్యామ్ రాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ, చట్టల అమలుకు కట్టుబడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాసేవే పరమావధిగా... ఆపదలో అండగా బీర్ల అనిత..

బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం





హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆలేరు నియోజకవర్గం ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కథనం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణిగా, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బీర్ల అనిత ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. బీర్ల ఐలయ్య చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా...ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ పేద కుటుంబం ఆపదలో ఉందని తెలిసినా స్పందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి కుటుంబానికి తక్షణ అవసరంగా ఉండేలా క్వింటాల్ బియ్యం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడబిడ్డల వివాహాలను నిర్వహించలేని నిరుపేద కుటుంబాలకు బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక కానుకలు అందిస్తూ, వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారు.ఒక కుటుంబానికి వివాహం అనేది జీవితంలో ముఖ్యమైన ఘట్టమని గుర్తించి, ఆ సమయంలో అండగా నిలవడం ద్వారా తన సేవాభావాన్ని చాటుతున్నారు.ఉచిత అంబులెన్స్ సేవలు... ఆపదలో ప్రాణరక్షకంగా అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ అవసరమైన వారికి సహాయం అందిస్తూ, అనేక కుటుంబాలకు ప్రాణరక్షణలో కీలకంగా నిలుస్తున్నారు.

ఉన్నత విద్యకు చేయూత

పేదరికం కారణంగా ఉన్నత చదువులు కొనసాగించలేని విద్యార్థులకు సైతం బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందిస్తున్నారు.

ప్రజల కష్టమే... తన బాధ్యతగా

బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల అనిత, ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ ముందుకు సాగుతున్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో విషాదం, విద్య, వివాహం వంటి సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండాలి... అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించాలి అనే భావనతో బీర్ల ఫౌండేషన్ సేవలను ముందుకు తీసుకెళ్తున్నారు. సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా...బీర్ల అనిత చేపడుతున్న సేవా కార్యక్రమాలు కేవలం సహాయం అందించడానికే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని, నిరుపేదలకు భరోసాను, విద్యార్థులకు భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించేలా కొనసాగుతున్నాయి.బీర్ల ఐలయ్య ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ "ప్రజల కోసం... ప్రజల మధ్యనే" అనే సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న బీర్ల అనితకు ఆలేరు నియోజకవర్గ ప్రజల నుంచి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరింత కాలం ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిద్దాం.

చేనేత కార్మికుల పొట్టగొడుతున్న కార్పొరేట్ సంస్థలు

ముడిసరుకుకు కేంద్రం జీఎస్టీ మినహాయించాలి.
సంక్షేమ పథకాల్లో చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత.
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూశీకుంట అంక్షారెడ్డి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సిద్దిపేట జిల్లా: చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూశీకుంట అంక్షారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లోని మగ్గం చౌరస్తాలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో కార్మికుల పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కార్పొరేట్ సంస్థల ప్రమేయాన్ని తగ్గించి కేంద్రం చేనేతకు అవసరమయ్యే ముడి సరుకు జిఎస్టి మినహాయించాలని డిమాండ్ చేశారు. కాగా పండగ పర్వదినాల్లో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీ చేస్తుండగా, నేరుగా చేనేత కార్మికుల నుండి కొనుగోలు చేస్తూ వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరి, పెన్షన్లు, వివిధ రకాల రాయితీలు కల్పిస్తూ సహకరిస్తుండగా, ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తూ వారికి ఆర్థిక చేయూతనివ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా ప్రభుత్వం చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత విద్యుత్ వర్తింపజేస్తూ పాత బకాయాలను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాజేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, పద్మశాలి యువజన జిల్లా విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, నేతలు ఉడేశీ సారిక శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, గాడిపల్లి శ్రీనివాస్, రాజేశం, రమేష్ గౌడ్, జగ్గయ్యగారి శేఖర్, రాములు గౌడ్, సమీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా పేరు వింటేనే ఉగ్రవాదుల ఒంట్లో వణుకు.. ప్రతిపక్షాలకు కిరణ్ రిజుజు స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :
పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ ప్రయోగం, అయోధ్య విరాళాల అంశంపై ఇండీ కూటమి ఎంపీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ముఖ్యంగా జులై 20న సీజేపీ ఆందోళనల సందర్భంగా విద్యార్థి నిరసనకారులపై పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి మాట్లాడాలని, విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అమిత్ షా వచ్చే వరకూ నిరసనలు కొనసాగిస్తామని తేల్చి చెబుతున్నారు. ఈ అంశంపై పార్లమెంట్ లోపలా, బయట తమ నిరసనలు కొనసాగిస్తున్నారు. విపక్షాల ఆందోళనలతో నేడు కూడా ఉభయసభలు సోమవారానికి వాయిదా పడ్డాయి.

షా సమాధానం విని మీరు తట్టుకోలేరు:

విపక్ష ఎంపీల నిరసనలపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమిత్ షా ప్రతిరోజూ సభకు హాజరవుతారని చెప్పారు. ఆయన మాట్లాడినప్పుడు ఇచ్చే సమాధానం విని ప్రతిపక్షం తట్టుకోలేదని హెచ్చరించారు. అమిత్ షాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నినాదాలను రిజుజు తీవ్రంగా తప్పుబట్టారు. అమిత్ షా పేరు వింటేనే ఉగ్రవాదులు, తీవ్రవాదుల ఒంట్లో వణుకు పుడుతుందని వ్యాఖ్యానించారు.

"ప్రతిపక్షాలు సభలో ఏదో ఒక గొడవ సృష్టించి వెళ్లిపోతారు.

హోంమంత్రి అమిత్ షా ఉదయాన్నే పార్లమెంట్‌కు వచ్చి రాత్రి పొద్దుపోయాక వెళ్లిపోతారు. ఆయన రోజంతా పార్లమెంట్‌లోనే ఉంటున్నారు. సభలో కూడా నేను ఇదే విషయాన్ని చెప్పాను. కానీ ప్రతిపక్షాలే ఈ విషయంపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రతిపక్షాల తీరు సరికాదు. సభలో చర్చ ప్రారంభమై అమిత్ షా సమాధానం ఇస్తే అది విని మీరు తట్టుకోలేరు. ఆయన పేరు వింటే ఉగ్రవాదులు, తీవ్రవాదులే భయపడతారు" అని రిజుజు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

మంత్రి సభకు రావడాన్ని మీరు డిసైడ్ చేయలేరు..

అమిత్ షా సభకు రావాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను రిజుజు తోసిపుచ్చారు. ఏ మంత్రికైనా సంబంధించిన అంశం చర్చకు వచ్చినప్పుడు ఆ మంత్రి సభకు హాజరవుతారని స్పష్టం చేశారు. "ఏ మంత్రి సభకు రావాలి, ఒక నిర్దిష్ట అంశంపై ఏ మంత్రి మాట్లాడాలో నిర్ణయించే అధికారం ప్రతిపక్షానికి లేదు. ఆ విషయాన్ని చైర్మన్, ప్రభుత్వం నిర్ణయిస్తుంది" అని రిజుజు పేర్కొన్నారు.

పార్లమెంట్ కార్యకలాపాలు సాగుతున్నాయ్:

అదే సమయంలో పార్లమెంట్ సమావేశాలు ముందుకు సాగడం లేదన్న వాదనను రిజుజు తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. విపక్ష ఎంపీలు సభలో నిరసనలు చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. వారి ఆందోళన కారణంగా చర్చలు తక్కువగా జరుగుతున్నట్లు చెప్పారు. అయితే, శాసనపరమైన కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ఎంపీలంతా చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. బిల్లులకు కూడా ఆమోదం లభిస్తోందన్నారు.

అలాంటి ప్రతిపాదన లేదు:

ఇక పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కూడా రిజుజు స్పష్టతనిచ్చారు. ఇప్పటి వరకూ అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదన్నారు. వర్షాకాల సమావేశాలు ఇప్పటికే జరుగుతున్నాయని.. ఈ దశలో మరో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడటంలో అర్థమే లేదన్నారు.

రీచార్జ్ నుంచి ఏటీఎం ఛార్జీల దాకా.. మధ్యతరగతి జేబుకు చిల్లులు పెడుతున్న 'డిజిటల్ దోపిడీ'!

"డిజిటల్ ఇండియా" పేరుతో.. మధ్యతరగతిపై డిజిటల్ దోపిడీ!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :

"జీతం పెరిగిందా అంటే లేదు... కానీ నెలాఖరు వచ్చేసరికి జేబు ఖాళీ అయ్యే వేగం మాత్రం రెట్టింపైంది! ఏటా బడ్జెట్ వచ్చినప్పుడు ఆదాయపన్ను స్లాబులు మారకపోవచ్చు, కానీ మీ జేబులోని సొమ్ము మాత్రం సైలెంట్‌గా ఖాళీ అయిపోతోంది. ఒకప్పుడు ధరల పెంపు అంటే వార్తల్లో పెద్ద హంగామా జరిగేది, అసెంబ్లీలలో చర్చలు నడిచేవి. కానీ గత రెండేళ్లలో (2024-2026) సామాన్యుడిని పిప్పి చేసే విధానం పూర్తిగా రూపుమార్చుకుంది. 'డిజిటల్ విప్లవం', 'కన్వీనియెన్స్ ఫీజులు', 'ప్లాన్ల అప్‌గ్రేడ్' అనే రంగురంగుల పేర్లతో... పక్కా వ్యూహం ప్రకారం మధ్యతరగతి కష్టార్జితాన్ని లాక్కుని కార్పొరేట్ దిగ్గజాల ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలు కాగితాలకే పరిమితమవుతుంటే, ప్రైవేటు సంస్థలు సేవా రుసుముల పేరుతో ఉక్కుపాదం మోపుతున్నాయి!"

'డిజిటల్ ఇండియా' ఉచ్చు.. ఛాయిస్ లేని టెలికాం ఆధిపత్యం!

స్మార్ట్‌ఫోన్ లేకపోతే రోజు గడవని పరిస్థితిని క్రియేట్ చేశాక, అసలు ఆట మొదలుపెట్టారు. ఇన్‌కమింగ్ కాల్స్ లేదా కేవలం ఒక సిమ్ కార్డ్ యాక్టివ్‌గా ఉంచుకోవడానికి గతంలో లభించే తక్కువ ధర కలిగిన చవకైన బేసిక్ రీఛార్జ్ ప్లాన్లను టెలికాం దిగ్గజాలు సైలెంట్‌గా రద్దు చేసుకుంటూ వచ్చాయి. దీనికి పరాకాష్టగా, తాజాగా ఎయిర్‌టెల్ సగటు మానవుడు రీఛార్జ్ చేసుకునే రూ. 299 ప్లాన్‌ను కూడా ఎత్తేసి, దాని స్థానంలో రూ. 349 ప్లాన్‌ను బేసిక్ అన్‌లిమిటెడ్ ప్యాక్‌గా వినియోగదారులపై రుద్దింది. ఇక్కడ కంపెనీలు నేరుగా ధర పెంచామని చెప్పడం లేదు... తక్కువ ధర ఉన్న 'ఆప్షన్లను' మార్కెట్ నుంచి పూర్తిగా

చంపేస్తున్నాయి! "మర్యాదగా మేము చెప్పిన ఖరీదైన ప్లాన్ కొనుక్కో, లేదంటే ఫోన్ పక్కన పడేయ్" అనే ఈ నియంత్రణ లేని ఆధిపత్యాన్ని అడ్డుకోవాల్సిన ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ ను మార్కెట్‌లో నామమాత్రపు స్థానానికి పరిమితం చేసి, ప్రైవేటు శక్తులకు మార్కెట్‌ను రాసిచ్చారన్నది పచ్చి నిజం.

'ఉచితం' అన్న నోటితోనే... కన్వీనియెన్స్ రుసుముల దోపిడీ!

డిజిటల్ చెల్లింపులు చేయండి అని ప్రచారం చేసినప్పుడు మైమరిచిపోయాం, కానీ ఇప్పుడు అసలు కథ మొదలైంది. యూపీఐ యాప్‌లలో రీఛార్జ్‌లు, వాలెట్ లేదా కార్డ్ చెల్లింపులు, ఫాస్టాగ్ లేదా కరెంట్ బిల్లుల రీఛార్జ్ చేసేటప్పుడు అనేక సందర్భాల్లో 'ప్లాట్‌ఫామ్ రుసుము' లేదా 'హ్యాండ్లింగ్ ఛార్జీలు' అని అదనంగా నొక్కేస్తున్నారు. వినియోగదారుడికి రూ. 2 లేదా రూ. 3 చాలా చిన్నదిగా అనిపించవచ్చు, కానీ కోట్లాది మంది రోజుకు చేసే లావాదేవీలతో కోట్ల రూపాయల ప్రజల సొమ్ము ప్రైవేటు యాప్‌ల అకౌంట్లలో పడుతోంది. బ్యాంకులు సైతం తమ నియమ నిబంధనలను కఠినతరం చేశాయి. బ్యాంక్ నిర్ణయించిన నెలవారీ ఉచిత పరిమితి దాటిన తర్వాత ఏటీఎంల నుంచి సొంత డబ్బులు డ్రా చేయడానికి కూడా రూ. 23 ం జీఎస్టీ (మొత్తం దాదాపు రూ. 27) ఛార్జ్ బాదడం, అలాగే కొన్ని రకాల క్రెడిట్ కార్డులతో స్కూల్ ఫీజులు లేదా అద్దెలు చెల్లిస్తే 1% అదనపు ఫీజులు వేయడం చూస్తుంటే... వ్యవస్థలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నాయా, లేక కార్పొరేట్లకు దళారీలుగా మారాయా అనే అనుమానం రాక మానదు.

కార్పొరేట్లకు పసిడి పంట.. సడలింపుల వెనుక దాగివున్న సత్యం!

ప్రజాందోళనలు, ఆర్థిక నిపుణుల ఒత్తిడి తర్వాత కేంద్ర ప్రభుత్వం సకాలంలో స్పందించి వ్యక్తిగత హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని 0%కి తగ్గించి సగటు జీవికి కాస్త ఊరటనిచ్చింది. అయితే ఇది స్వాగతించదగిన పరిణామమే అయినా... కార్పొరేట్ దిగ్గజాలకు 'రైట్ ఆఫ్' సాంకేతికతల పేరుతో వేల కోట్ల రూపాయల రుణ ఉపశమనాలు దక్కుతున్న స్థాయిలో, నిత్యం కష్టపడి పన్నులు కట్టే మధ్యతరగతి వర్గానికి అన్ని రం గాల్లోనూ సడలింపులు లభించడం లేదు. నిత్యావసర సరుకుల ధరలు, ఇళ్ల అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజుల భారం ఒకెత్తైతే... ప్రైవేటు సంస్థలు 'సేవా ఛార్జీల' రూపంలో వేస్తున్న ఈ నిశ్శబ్ద డిజిటల్ బాదుడు మధ్యతరగతిని ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీస్తోంది.

మారాల్సిన ప్రజా చైతన్యం.. నిలదీయాల్సిన సమయం!

ట్రాయ్, ఆర్.బి.ఐ వంటి నియంత్రణ సంస్థలు "టారిఫ్ ఫోర్‌బేరెన్స్" (స్వేచ్ఛాయుత ధరల విధానం) అనే సాంకేతిక పదాల వెనుక దాక్కొని కంపెనీల స్వేచ్ఛా ధోరణికి పరోక్షంగా తోడ్పడుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల వైపు కాకుండా ప్రజల ప్రయోజనాల వైపు నిలబడాలి. కనీస రీఛార్జ్ ధరలకు ఒక పరిమితి విధించాలి. అత్యవసర డిజిటల్ సేవలపై పడే అదనపు ప్రాసెసింగ్ ఛార్జీలను నియంత్రించాలి. లేకపోతే, నిశ్శబ్దంగా నడుస్తున్న ఈ 'పాకెట్ కట్' దెబ్బకు దేశంలో మధ్యతరగతి అనే వర్గమే

తొట్టెల ఊరేగింపులో యువ నాయకుడు మల్లికార్జున్

మల్లన్న యూత్,భవానీ నగర్ వారాహి టీం ఆధ్వర్యంలో నిర్వహణ

ఆగష్టు 07, హస్మాత్ పేట్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :

బోనాల సందర్భంగా హస్మత్‌పేట్ డివిజన్‌లోని మల్లన్న యూత్, భవానీ నగర్‌లో టీమ్ వారాహి ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో ముద్దం నర్సింహ యాదవ్ కుమారుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వాహకులు, భక్తులను ఆప్యాయంగా పలకరించి, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

యాదగిరిగుట్ట దేవస్థానం.. షాపుల లీజు ఉత్తర్వులపై హైకోర్టు స్టే

ఈ నెల 13 వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దంటూ హైకోర్టు ఆదేశ

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, తెలంగాణ బ్యూరో :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కొండపై ఉన్న 10 తాత్కాలిక మొబైల్ షాపుల లీజు రెన్యూవల్ వివాదంపై రాష్ట్ర హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా లీజును పొడిగిస్తూ ఆలయ ఈవో భవానీ శంకర్ జారీ చేసిన ఉత్తర్వులపై ఈ నెల 13వ వరకు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకూడదని హైకోర్టు ఆదేశించింది.కేసు వివరాల్లోకి వెళ్తే..యాదగిరిగుట్టపై 10 తాత్కాలిక మొబైల్ షాపుల లీజును 'శ్రీలక్ష్మీనరసింహస్వామి వర్తక సంక్షేమ సంఘానికి' అనుకూలంగా షాపులను రెన్యూవల్ చేస్తూ ఆలయ ఈవో భవానీ శంకర్ జులై 9న ఉత్తర్వులు జారీ చేశారు.

భాస్కరుడి గుట్టు విప్పిన టెలిస్కోప్.. ఉపరితలంపై మునుపెన్నడూ చూడని వింత!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07 :

సూర్యుడిపై నిరంతరం ఏదో ఒక వింత జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈసారి శాస్త్రవేత్తలు చూసిన దృశ్యం మాత్రం వారిని అవాక్కయ్యేలా చేసింది. ఇప్పటివరకు సూర్యుడికి సంబంధించి చూసిన చిత్రాలన్నింటికంటే ఎంతో స్పష్టమైన ఇమేజ్‌లను పరిశోధకులు తీయగలిగారు.ఇందులో మునుపెన్నడూ చూడని అతి చిన్న ప్లాస్మా సుడిగుండాలు సూర్యుడి ఉపరితలంపై స్పష్టంగా కనిపించాయి. హవాయిలోని ప్రసిద్ధ 'డేనియల్ కే. ఇనౌయే సోలార్ టెలిస్కోప్' ద్వారా లభించిన ఈ చిత్రాలు విశ్వంలో మనకు అత్యంత సమీపంలో ఉన్న నక్షత్రం గురించి సరికొత్త విషయాలను వెల్లడిస్తున్నాయి.

ఏమిటీ ప్లాస్మా సుడిగుండాలు?

విశ్వంలో ప్లాస్మా ప్రవాహాలు వేర్వేరు వేగాలతో పక్కపక్కనే ప్రయాణించినప్పుడు ఇలాంటి చక్రం లాంటి సుడిగుండాల ఆకారాలు ఏర్పడతాయి. వీటిని సాంకేతిక పరిభాషలో 'కెల్విన్-హెల్మ్‌హోల్ట్జ్ ఆటంకాలు' అంటారు. భూమి వాతావరణంలో, అలాగే జూపిటర్ గ్రహంపై ఇలాంటి ప్రక్రియలను మనం ఇదివరకు చూశాం. అయితే, స్వయంగా భాస్కరుడి ఉపరితలంపై నేరుగా వీటిని గమనించడం మాత్రం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

చూడటానికి చిన్నవే.. చేసే వినాశనం పెద్దదే!

ఈ టెలిస్కోప్ సూర్యుడి ఉపరితలంపై కేవలం 20 కిలోమీటర్ల పరిమాణంలో ఉన్న అతి చిన్న ప్లాస్మా సుడిగుండాలను కూడా స్పష్టంగా రికార్డు చేసింది. ఇవి సూర్యుడిపై ఉండే సన్‌స్పాట్స్ సమీపంలో ఏర్పడుతున్నాయి. అక్కడి శక్తివంతమైన అయస్కాంత క్షేత్రాలు, వేగంగా ప్రవహించే ప్లాస్మా ప్రవాహాలతో కలవడం వల్ల ఇవి రూపొందుతాయి. ఇవి చిన్నవిగా అనిపించినప్పటికీ, సూర్యుడి అంతర్భాగంలో దాగిన భారీ శక్తిని బయటకు విడుదల చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

మన నిత్య జీవితంపై ప్రభావం ఎంత?

సూర్యుడి నుంచి అకస్మాత్తుగా ఎగసిపడే జ్వాలలు, ప్లాస్మా తుఫానుల వెనుక ఈ సుడిగుండాల హస్తం ఉందనేది పరిశోధకుల వాదన. ఈ ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకోగలిగితే, అంతరిక్షంలో వచ్చే 'స్పేస్ వెదర్' ను ముందే ఊహించడం సాధ్యమవుతుంది. దీనివల్ల మన శాటిలైట్లు, జీపీఎస్ వ్యవస్థలు, రేడియో సమాచార సాంకేతికత, విద్యుత్ గ్రిడ్‌లకు సౌర తుఫానుల వల్ల కలిగే ముప్పును ముందుగానే నివారించే అవకాశం లభిస్తుంది.

దశాబ్దాల నాటి వింత రహస్యానికి త్వరలోనే చిక్కుముడి?

ఖగోళ శాస్త్రంలో ఏళ్ల తరబడి శాస్త్రవేత్తలను వేధిస్తున్న ఒక పెద్ద ప్రశ్న ఉంది. సూర్యుడి ఉపరితలం కంటే, దాని బయటి వాతావరణ పొర అయిన 'కరోనా' చాలా రెట్లు ఎక్కువ వేడిగా ఉంటుంది. అసలు ఉపరితలం కంటే బయటి పొర అంత వేడిగా ఎందుకు ఉందో ఇప్పటివరకు స్పష్టమైన ఆధారం లేదు.అయితే ఇప్పుడు దొరికిన ఈ ప్లాస్మా సుడిగుండాలే క్రింది భాగం నుంచి పైనున్న కరోనా పొరకు శక్తిని సరఫరా చేస్తున్నాయనే బలమైన భావన వ్యక్తమవుతోంది. ఈ కొత్త ఆవిష్కరణ సూర్యుడి అంతరంగాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి ఒక కొత్త ద్వారాన్ని తెరిచింది.



బోయినపల్లిలో మీ సురక్ష - సహచరి కార్యక్రమం

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహణ.

ఓల్డ్ బోయిన్‌పల్లి, ఆగస్టు 07,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :

మహిళల రక్షణ మరియు సాధికారత కోసం మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జూలై 14,2026 న "మీ సురక్ష -- సహచరి" కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స్వయం సహాయక సంఘాల మహిళలను కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. మహిళలు మరియు పిల్లల భద్రతకు పెద్దపీట వేయడం. సైబర్ నేరాలను గుర్తించడం, వాటి నుండి రక్షణ పొందేలా అవగాహన కల్పించడం. సమాజంలో చట్టాలపై మహిళలకు అవగాహన పెంచి,వారిని రక్షణ రంగానికి మార్గదర్శకులుగా చేయడం. పోలీస్ శాఖకు, సాధారణ ప్రజలకు మధ్య అనుసంధానంగా మహిళలను భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజిగిరి కమీషనరేట్. మీ సురక్ష సహచరి ప్రతి ఇంటికి జీవన దీపం రాక్షకవచం అనే నినాదంతో మల్కాజ్గిరి కమిషనరేట్ పోలీస్ సమన్వయ సహకారంతో ఓల్డ్ బోయినపల్లిలోని భాగ్య శ్రీ గార్డెన్స్లోమహిళలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతీ,పోలీసు సేవలను ప్రజలకు అందించడంతోపాటు నేరాల నియంత్రణకు స్వయం సహాయక సంఘాల ప్రతినిధుల సహకారం తీసుకుని సహచరి పేరిట వారికి పోలీసు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీస్ తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు, పోలీసు చట్టాల అవగాహనకు సంబంధించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి సీపీ సుమతి మాట్లాడుతూ ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను నేర నియంత్రణలో భాగస్వాములుగా చేసి వారికి పోలీసు చట్టాలపై అవగాహన కల్పించి నేరాలకట్టడికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. బస్తీలలో, కాలనీలలో ఉన్న శాంతి భద్రతల సమస్యలతో పాటు మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగం, మహిళలపై జరుగుతున్న గృహహింస, అమ్మాయిలపై జరిగే వేధింపులను కట్టడి చేసేందుకు వారి సహకారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీధర్ (ఐపీస్), మల్కాజ్గిరి జోన్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, బోయినపల్లి స్టేషన్ ఎస్.హెచ్.ఓ తిరుపతి రాజు, బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు పాల్గొన్నారు.

మరణానికి ఆతిథ్యం ఇచ్చే హోటల్: ఆధ్యాత్మిక నగరంలో అంతిమ ప్రయాణం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 07, సెంట్రల్ డెస్క్ :

ప్రపంచంలో ఎన్నో పురాతన నగరాలు ఉన్నాయి.. కానీ ముక్తిని ప్రసాదించే మహానగరం మాత్రం ఒక్క వారణాసి మాత్రమే! విశ్వేశ్వరుడిపై నమ్మకం, కాలప్రవాహంలోనూ చెక్కుచెదరని సనాతన సంస్కృతి, జీవనది గంగమ్మ పవిత్ర ధారలు.. ఇవన్నీ వారణాసిని ఈ భూమిపై అత్యంత ఆధ్యాత్మిక ప్రదేశంగా మార్చాయి. సాధారణంగా మనుషులు సుఖసంతోషాలు, ప్రశాంతత కోసం విహారయాత్రలకు వెళ్తుంటారు. కానీ, జనన మరణాల చక్రం నుంచి శాశ్వత విముక్తి పొంది, ఆ పరమశివుడి పాదాల వద్ద ప్రాణాలు వదిలి మోక్షం సాధించడానికి కాశీకి వచ్చే వారి కథలు సరికొత్త ఆధ్యాత్మిక లోకానికి దారితీస్తాయి. ఈ అంతిమ ప్రార్థనకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది కాశీలోని అరుదైన నివాసం 'ముక్తి భవన్'.హిందూ విశ్వాసాల ప్రకారం వారణాసి కేవలం ఒక ఆధ్యాత్మిక క్షేత్రం మాత్రమే కాదు.. అది ఆత్మకు శాశ్వత విముక్తిని ప్రసాదించే దివ్య క్షేత్రం. కాశీ భూమిపై ప్రాణాలు విడిస్తే పునర్జన్మ అనే బంధాల నుంచి విముక్తి లభిస్తుందని, గంగానది తీరాన విడిచే చివరి శ్వాస సమస్త పాపాలను ప్రక్షాళన చేస్తుందని కోట్లాది మంది నమ్ముతారు. పూర్వకాలంలో వృద్ధులు 'కాశీ యాత్రకు వెళ్తున్నాం' అని చెబితే, తమ లౌకిక జీవితాన్ని ముగించి మోక్షం వైపే అడుగులు వేస్తున్నారని అర్థం. సరిగ్గా అదే ప్రాచీన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తూ, తమ చివరి ఘడియల్లో ఇళ్లను, అనుబంధాలను వదిలివచ్చే వృద్ధులకు ఈ ముక్తి భవన్ ఆశ్రయాన్ని ఇస్తోంది.

కఠిన నిబంధనలు.. 14 రోజుల గడువు:

విచిత్రంగా అనిపించినా, ఈ భవనంలో బస చేయడానికి అత్యంత కఠినమైన నిబంధనలు ఉంటాయి. ఇది సాధారణ హోటల్ కాదు.. అలాగే ఇక్కడ ఎలాంటి హత్యలకు, ఆత్మహత్యలకు తావులేదు. కేవలం ఆయుష్షు ముగింపునకు వచ్చి, మరణానికి అత్యంత సమీపంలో ఉన్న వృద్ధులకు లేదా తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రమే ఇక్కడ గదులు కేటాయిస్తారు. భవనంలో కేవలం 12 గదులు మాత్రమే ఉంటాయి. ఇక్కడికి వచ్చిన వారికి గరిష్టంగా రెండు వారాలు మాత్రమే బస చేసేందుకు అనుమతి ఉంటుంది. ఒకవేళ ఆ 14 రోజుల్లో శ్వాస ఆగకపోతే, మోక్షం కోసం నిరీక్షిస్తున్న మరొకరికి అవకాశం కల్పిస్తూ ఆ రూమ్‌ను ఖాళీ చేసి వెళ్లాల్సి ఉంటుంది.

మంత్రోచ్ఛారణల నడుమ ప్రశాంత నిష్క్రమణ:

ముక్తి భవన్ ప్రాంగణంలో ప్రతి క్షణం ఆధ్యాత్మికత ప్రతిధ్వనిస్తుంటుంది. ఒక చిన్న దేవాలయం, ప్రత్యేకంగా పూజారులు ఇక్కడ నిరంతరం అందుబాటులో ఉంటారు. తమ చివరి ఘడియలు లెక్కిస్తున్న వారి మానసిక ప్రశాంతత కోసం పూజారులు వేద మంత్రాలను పఠిస్తూ, పవిత్ర గంగాజలాన్ని అందిస్తూ మరణాన్ని పండుగలా స్వీకరించే వాతావరణాన్ని కల్పిస్తారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి మేనేజర్ వేలాది మంది జీవులు ప్రశాంతంగా కన్నుమూయడాన్ని దగ్గరుండి చూస్తూ వారి ఆత్మశాంతి కోసం ప్రార్థిస్తున్నారు. చలికాలంలో ఇక్కడికి వచ్చే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. జీవితం అంటే ఏమిటో, మరణం ఎంత సహజమైనదో ప్రపంచానికి చాటిచెప్పే ఒక అద్భుత ఆధ్యాత్మిక నివాసంగా కాశీలోని ముక్తి భవన్ నిలుస్తోంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.